విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 24, మార్చి 2023

ప్రయాణీకుల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమని ఎస్ఐ ఆంజనేయులు అన్నారు. హంపాపురం గ్రామ యువత హెల్పింగ్ హాండ్స్ ఆద్వర్యంలో హంపాపురం సమీపంలోని 44వ జాతీయ రహదారి పక్కన గురువారం ఎస్ఐ చేతులమీదుగా చలివేంద్రం ప్రారంభింపజేశారు. ఎండాకాలంలో దాహం ఎక్కువగా ఉంటుందనే ప్రజల దాహర్తిని తీర్చడానికి మంచి కార్యక్రమం చేపట్టారని కొనియాడారు. హంపాపురం జయప్ప, సంతోష్, జయప్రకాష్, సాయికుమార్ రెడ్డి, ఎర్రిస్వామి, సోముశేఖర్ రెడ్డి, హరి పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని చింత లాయపల్లి గ్రామ సమీపంలోని లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి కల్యాణోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ అత్యంత ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహెూత్సవ కార్యక్రమన్ని గంగవరం చంద్రయ్య శెట్టి, శ్రీధర్ ప్రసాదు రాజేంద్ర వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. యాడికి పట్టణానికి చెందిన రవ్వ కుటుంబ సభ్యులు భక్తులకు అల్పాహారం , అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పెన్నా సిమెంట్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రము , వైద్య శిబిరము ఏర్పాటు చేశారు , భక్తుల ప్రయాణ సౌకర్యార్థం వాగ్దేవి స్కూల్ , విజన్ స్కూల్ వారి ఆధ్వర్యంలో యాడికి నుండి చింత లాయపల్లి కొత్త రాయుడు స్వామికి ఉచిత వాహన సౌకర్యం ఏర్పాటు చేశారు .

ఆనందాల హెూలీ

విశాలాంధ్ర-విడపనకల్లు: ఉగాది పండుగ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని హెూలీ యువకులు, పిల్లలు, మహిళలు ఇలా చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడుపుతారు. గ్రామీణ ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది. ఉగాది పండుగ వచ్చింది అంటే హెూలీ పండుగ వచ్చినట్లు యువకులు, పిల్లలు, మహిళలు ఇలా చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడుపుతారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-యాడికి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 విద్యా

సంవత్సరంలో పదవ తరగతి చదివిన తమ తోటి మిత్రుని కుటుంబానికి గురువారం ఆర్థికసాయం చేశారు. యాడికి మండలం కొనుప్పలపాడు గ్రామానికి చెందిన బాబు గత పది సంవత్సరాలుగా తాడిపత్రిలోని సిపిఐ కాలనీలో నివాసముంటు గ్రానైట్ పరిశ్రమలో గుమస్తాగా ఉద్యోగం చేసేవాడు. మిత్రుడు బాబు అనారోగ్యంతో మృతి చెందగా తోటి స్నేహితులు అతని కుటుంబానికి ఆర్థిక సాయమం దించారు. 50 వేల రూపాయల నగదు, దాదాపు 6000 రూపాయలు విలువ చేసే బియ్యం ప్యాకెట్లు, నిత్యవసర సరుకులు అందజేశారు.

In the court of the prl. District Judge Anantapuram
G.W.O.P. No: 24/2023.
(In the matter of property relating to the minor U.Darshan)
Between:
U. Jayanthi w/o Chandrasekhar, D/NO: 23-507, Valmiki Nagar, old Guntakal Guntakal.,
...Petitioner
and
Nil **...Respondent**

ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియ చేయడమేమనగా పై నెంబరు కేసులో మైనరు అయిన U.Darshanకు సంబందించిన ఆస్తిని అమ్ముటకు పైకోర్టులో అర్జీదారురాలు అర్జీదాఖలు చేసియున్నారు. సదరు కేసు 28-03-2023వ తేది ఉదయం 10-30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలున్నచో స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పైకోర్టులో హాజరై తెలుపు కొనవలెను. లేనియెడల పై కేసు అర్జీదారురాలు పరంగాతీర్మానింతురని తెల్పడమైనది.

షెడ్యూలు
Property Situated in the R.D and S.R.D. of Anatapuramu and within the village limits of Upparapalli

Babu.viv,	Sy. No:	Extent
Govt.Dry	89-1	A.C: 1.25 cents
Govt.Dry	88-7	A-C: 1.19 cents
Govt.Dry	88-6	A-C: 1.22 Cents
Govt.Dry	84-4	A-C: 1-24 cents
Govt.Dry	84	
Govt.Dry	85	A.C: 2.00 cents

Total Paiki A.C: 0.04 cents or 0.016 H.s. Plot. NO: 140.
Bounded by: East: Plot No: 141, **South:** Road, **West:** plot No: 139, **North:** Plot No 133,**Measurements: East-West:** 30 feet, **North south:** 58 feet
(By order of the Court)

A. Suresh kumar,
Advocate Aantapuramu,
Cell: 9440204098

In the court of the Hon'ble (MACT) Prl.Distict Judge, Ananthapuramu
M.V.O.P.No: 256/2022
Between:
Gunda Gayathri and Others
..... Petitioners
And
Syed Shabbeer and others
.... Respondents.
Notice to Respondent No:1
R1: Syed Shabbeer
S/o Syed Jabbar R/o of Raghavendra Nagar, Azad Road, Saklespura Town , Hassan District , Karnataka State.(Driver of Lorry No: KA-53-D-4762)

Where as the petitioners has filed a claim petition against you and the same is posted 10-04-2023 for your appearance you are hereby directed to appear before the hon'ble court either in person or through an advocate duly instructed on 10-04-2023 at 10:30 A.M. failing which the matter will be heard and decided exparte.
(By order of the court)

G. Naganna Advocate
Ananthapuramu.
Cell: 9440333805

వాతావరణాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-ఉరవకొండ: వాతావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పై కూడా ఉందని ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ అశ్రఫ్ అలీ, త్రిబుల్ ఈ శాఖధిపతి వై. సురేష్ బాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక కళాశాలలో ప్రపంచ వాతావరణ శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రపంచ వాతావరణ శాస్త్ర దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 23న నిర్వహిస్తారని ప్రకృతి సహజ అవసాల పై

వాతావరణ మార్పులు చూపే ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కలిగించడం కోసం ఈ దినోత్సవం జరుపుకుంటారన్నారు. సమాజపు భద్రత, శ్రేయస్సు కోసం జాతీయ వాతావరణ, జల సేవలు అందించే సహకారం గురించి ఈ రోజు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులకు సంబంధించి వాతావరణంపై అధ్యయనం చేసేందుకు 1950, మార్చి 23న 180 దేశాల సభ్యత్వంతో ప్రపంచ వాతావరణ సంస్థ ప్రారంభించింది. ఆ సంస్థ ఏర్పడిన రోజును ప్రపంచ వాతావరణ శాస్త్ర దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కేజీబీవీ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల కేంద్రమైన బొమ్మనహాల్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో రాబోయే విద్యా సంవత్సరం 2023-24 లో 6వ తరగతి లో ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ ఈ నెల 27 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని గురువారం పాఠశాల ప్రత్యేక అధికారి మహాలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరవ తరగతిలో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయి. తల్లిదండ్రులు లేని పిల్లలు, అనాధలు , మరియు బడి బయట పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఉంటుంది. ఇటువంటి బాలికలు ఉంటే దయచేసి వారికి సమాచారం ఇవ్వగలరు. ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ మన విద్యాలయంలో ఉచితంగా చేయబడును. దరఖాస్తుకు కావలసిన నకలు కాపీలు విద్యార్థిని ఆధార్, స్టడీ సర్టిఫికెట్, తల్లిదండ్రుల ఆధార్ నకలు, తల్లి లేదా తండ్రి లేని వారు వారి యొక్క మరణ ధ్రువీకరణ పత్రం నకలు, రేషన్ కార్డు నకలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు రెండు, ఫోన్ నంబర్ పైన తెలిపినటువంటి అన్ని కాపీలు మన విద్యాలయంలో సమర్పించిన యెడల దరఖాస్తు ప్రక్రియ చేయబడుత మనీ ఎస్ ఓ మహాలక్ష్మి తెలిపారు

చిన్న వయసులోనే ఉరికొయ్యలను ముద్దాడిన మహనీయులు

భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలి
అమరవీరుల దినోత్సవాన్ని అధికారికంగా జరపాలి
ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శులు సంతోష్ కుమార్,చిరంజీవి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: భారత స్వాతంత్ర సమర యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ చిన్న వయసులోనే ఉరికొయ్యను ముద్దాడిన మహనీయులని ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు సంతోష్, చిరంజీవి సంయుక్తంగా పేర్కొన్నారు.ఈ మేరకు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ వర్ధంతి కార్యక్రమం గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో నిర్వహించారు. సీపీఐ అనుబంధం విద్యార్థి, యువజన సంఘాల అధ్యక్షులు కుల్లాయ్ స్వామి,ఆనంద్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ముందుగా భగత్ సింగ్ రాజ్ గురు,సుఖ దేవ్ ల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాటం ప్రత్యేకమని గుర్తు చేశారు. తెల్ల దొరల బానిస సంకెళ్ల నుంచి భరతమాతను విడిపించేందుకు వారు చేసిన ప్రాణత్యాగం మరువలేనిదన్నారు. బ్రిటిష్

సామ్రాజ్య వాద శక్తులకు ఎదురు నిలిచి తమప్రాణాలను భారత దేశానికి అంకితం చేశారని కొనియాడారు. 92ఏళ్ల ఆ ముగ్గురు విప్లవ వీరులు దేశ ప్రజలకు తమ జీవితాలను అంకితం చేశారన్నారు. ఇలాంటి దేశ భక్తుల జీవితాలను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అటు దేశం లోనూ ఇటు రాష్ట్రంలోనూ తెల్ల దొరల స్ఫూర్తితో నల్ల దొరలు అరాచకాలు అవినీతికి పాల్పడుతున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు.నల్ల దొరలను తరిమి కొట్టి సమసమాజ స్థాపనకు నియంత ప్రభుత్వాల నల్ల చట్టాలకు వ్యతిరేకంగా విద్యార్థి యువజన లోకం ప్రతిఘటించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అమరుల దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా జరపాలని వారి జీవిత చరిత్ర పాఠ్యాంశాల్లో పొందు పరచాలని పాలక ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన విభాగం నాయకులు మోహన్ కృష్ణ,శ్రీకాంత్,నిఖిల్, మైను, చాందు, మురళి, పవన్,హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.
డి.హీరేహాళ్: మండల పరిధిలోని మురడి గ్రామంలో హైస్కూల్లో సర్దార్ భగత్ సింగ్ 92వ వర్ధంతిని ఏఐవైఎఫ్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మురిడి హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రఘురాం, ఏఐవైఎఫ్ హీరేహాళ్ మండల కార్యదర్శి యోగేంద్ర మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాట ఉద్యమంలో భగత్ సింగ్ చిన్నప్పటి నుంచి పాల్గొన్నారన్నారు. ఏఐవైఎఫ్ నాయకులు రాము, నాగారాజు, మల్లేష్, రాయుడు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల వద్ద సౌకర్యాలు కల్పించండి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: రంజాన్ మాసం ప్రారంభం, శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మసీదులు,రామాలయాల వద్ద సౌకర్యాలను కల్పించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు.రంజాన్ మాసం ప్రారంభం, శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మసీదులు,రామాలయాల వద్ద సౌకర్యాల కల్పనపై గురువారం మేయర్ మహమ్మద్ వసీం,డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయ భాస్కర్ రెడ్డి, ఇంచార్జి కమిషనర్ రమణా రెడ్డి లతో కలసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభం అయినా నేపథ్యంలో మసీదుల వద్ద పారిశుద్ధ్య మెరుగునతో పాటు నీటి సౌకర్యం, లైటింగ్ చేపట్టాలని సూచించారు. అదేవిధంగా తెల్లవారుజామున విద్యుత్ కోతలు లేకుండా చూడాలని, ప్రస్తుతం ఇళ్లకు అందిస్తున్న నీటి సరఫరాకు అదనంగా మరో గంట పాటు నగరమంతా నీటి సరఫరా పెంచాలని సూచించారు. అదేవిధంగా శ్రీరామనవమి పండుగ రోజు నగరంలోని అన్ని శ్రీరామ ఆలయాల వద్ద పారిశుధ్యం తో పాటు లైటింగ్ సౌకర్యం పెంచాలని సూచించారు పలు వురు కార్పొరేటర్లు, అధికారులు, పాల్గొన్నారు.

సమరోత్సాహంతో పనిచేద్దాం

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

విశాలాంధ్ర-రాయదుర్గంటౌన్: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి విజయం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెంప పెట్టులాంటిదని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ఉదయం ఆయన రాయదుర్గం టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో కలిసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. జగన్ రెడ్డి ప్రభుత్వంపై వ్యక్తమవుతున్న తీవ్రమైన వ్యతిరేకత, చంద్రబాబునాయుడి పాలన రాష్ట్రానికి అవసరమనే ప్రజల బలమైన కోరిక వల్లే పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించిందన్నారు. పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ పరిధిలో ఉన్న 38 నియోజకవర్గాల్లో వైసీపీకున్న వ్యతిరేకత తాజా ఫలితంతో స్పష్టమైందన్నారు. జగన్ సొంత జిల్లా కడపలో కూడా వైసిపి ఘోరంగా ఓడిపోవడం టీడీపీకి శుభపరిణామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాక ముందే ఓట్ల నమోదు కార్యక్రమం నుండి ప్రచారం వరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసి కట్టుగా పనిచేయడం వల్లే విజయం సాధ్యమైందన్నారు.ఇదే ఉత్సాహంతో 2024 సాధారణ ఎన్నికల్లో రాయదుర్గంతో పాటు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కంకణబద్ధులు కావాలన్నారు. పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నగల్లీ రాజు, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు లాల్లేప్ప, కురుబ హనుమంతు, కురుబ గిరిమల్లప్ప, హనుమంత రెడ్డి, రాష్ట్ర మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి సంపత్ కుమారి, క్లస్టర్ ఇంఛార్జీ, కాదలూరు మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, జిల్లా వాణిజ్య అధ్యక్షుడు గాజుల వెంకటేశులు, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు కడ్డిపూడి మహబూబ్ బాషా, క్లస్టర్ ఇంఛార్జీలు ఇనాయత్, కాలవ సన్నన్న, కేపి దొడ్డి నాగరాజు, ధానవేంద్ర, ఆనంద రాజు, పూజారి తిప్పయ్య, వేణు, కరెన్న, నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీడిపల్లి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించండి

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్సీ శివరామిరెడ్డి.

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం బెలుగుప్ప మండలం జీడిపల్లి గ్రామంలో నిర్వాసితుల పరిహారపు చెల్లింపుల్లోనూ మరియు వారికి పునరావాసం కల్పించడంలోనూ ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి వారికి న్యాయం చేయాలని ఎమ్మెల్సీ శివరామ రెడ్డి గురువారం ముఖ్యమంత్రి కార్యాలయం నందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేశారు. బెలుగుప్ప మండలం జీడిపల్లి గ్రామంలో రైతులు తమ యొక్క భూములను ఇళ్లను జీడిపల్లి రిజర్వాయర్ కోసమని త్యాగం చేశారని వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద చెల్లించాల్సిన పరిహారములు మరియు పునరావాసము ఇప్పటివరకు చెల్లించబడలేదని, కావున వెంటనే ఈ యొక్క సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్సీ కోరారు. దీనిపై ముఖ్యమంత్రి వెంటనే సంబంధిత కార్యదర్శులకు సదరు సమస్యను పరిష్కరించి నివేదికలను తనకు సమర్పించాలని ఆదేశించారు. అంతేకాకుండా అధికారులను పరిహార చెల్లింపు విషయములో ఎమ్మెల్సీ తో సంప్రదింపులు జరుపుతూ ముందుకెళ్లాలని సూచించారు. అంతేకాకుండా అనంతపురం జిల్లాలో ఉరవకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ముదిగుబ్బలో జూనియర్ కళాశాల, గుడిబండ జూనియర్ కళాశాలలు 2009వ సంవత్సరంలో మంజూరు చేశారని, కానీ ఇప్పటివరకు ఆ కళాశాలలకు పోస్టులు మంజూరు చేయలేదని, కేవలం పార్ట్ టైం లెక్చరర్స్ ద్వారా కళాశాలలు నిర్వహించబడుతున్నాయని వాటికి వెంటనే పోస్టులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. ఈ విషయమై గతంలోనే తాను ముఖ్యమంత్రి కి లేఖ రాశానని, ఆ లేఖ కు స్పందించిన విద్యాశాఖ వారు పోస్టులు మంజూరుకై ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపగా ఆర్థిక శాఖ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉందని తెలిపిందని, కాబట్టి ముఖ్యమంత్రి వెంటనే స్పందించి సదరు కళాశాలలకు టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పోస్టులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. దీనికి కూడా వెంటనే సీఎం స్పందించి తక్షణమే న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్సీ తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గంలో నెలకొన్న అనేక సమస్యలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన విలేకరులకు తెలిపారు.

వైభవంగా రథోత్సవం

విశాలాంధ్ర-గుంతకల్లు : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రారంభమైన రథోత్సవ వేడుకలను బుధవారం నుండి ప్రారంభం కాగా గురువారం స్వామి వారి రథోత్సవం జరిగింది. ఉదయం ఆలయంలోని మూలవిరాట్ ఆంజనేయస్వామికి తెల్లవారుజామున సుప్రభాత సేవలో బాగంగా స్వామి వారికి మహాభిషేకం, విశేష పుష్పార్చనలు, అలంకారాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పట్టు వస్త్రాలు, వజ్రకవచాలంకరణ, బంగారు కిరీటధారణ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామి వారికి మహానివేదన, మధ్యాహ్నం మహామంగళహారతి కార్యక్రమాలను నిర్వహించారు. సాయంకాలం ఆలయంలోని శ్రీసీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో కొలువుదీర్చి గోవింద, రామ నామస్మరణలతో స్వామి వారిని ఆలయ రాజగోపురం వరకు తీసుకువచ్చారు. అనంతరం ఆలయ రాజగోపురం వద్ద విశేష పుష్పాలు, పచ్చటి తోరణాలతో రంగురంగుల విద్యుదీపాలతో అలంకరించిన రథోత్సవంలో స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను కొలువు దీర్చారు. ఈ సందర్భంగా స్వామి వారి రథోత్సవానికి ఆలయ వేదపండితులు రథాంగ హెూమం, బలిహరణ పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రాంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ నైరుతి రెడ్డి, ఆలయ ఇఓ వెంకటేశ్వరరెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డు అధ్యక్షురాలు సుగుణమ్మ, ఆలయ ట్రస్టబోర్డు సభ్యులు,ప్రదాణ అర్చకులు గరుడాచార్యులు,రాగావాచార్యులు,అంతచార్యులు,తో పాటు పలువురు పుర ప్రముఖులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. హర నామస్మరణలతో గోవింద, రామ నామస్మరణలతో రథాన్ని లాగారు. ఆలయ రాజగోపురం వద్ద నుండి ప్రారంభమైన రథోత్సవం రామనామ స్మరణలు, మంగళ వాయిద్యాలతో గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా రథంలోనిస్వామి వారి దర్శనార్థం భక్తులు పెద్దఎత్తున బారులు తీరారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ డిఎస్ పి నరసింగప్ప ఆదేశాలతో కసాపురం ఎస్సై గోపాలుడు

ఆధ్వర్యంలో పోలీసులు గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్సాహంగా రాతి దూలం లాగుడు పోటీలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని దర్గా హెూన్నూర్ గ్రామంలో ఉగాది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల స్థాయి రాతిదూలం లాగుడు పోటీలు ఉత్సాహంగా సాగాయి. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మాజీ సర్పంచ్ కేశప్ప ఆధ్వర్యంలో మండల స్థాయి రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ గ్రామాల నుండి వృషభాలు పాల్గొన్నాయి. మండల స్థాయి రాతిదూలం లాగుడు పోటీల్లో లింగ దహళ్ గ్రామానికి చెందిన ఎర్రి స్వామి వృషబాలు 3321 అడుగులులా గీ మొదటి బహుమతి రూ. 15,000 దాత మాజీ సర్పంచ్ కేశప్ప చేతుల మీదుగా అందజేశారు. దర్గా హెూన్నూరు గ్రామానికి చెందిన గౌరీస్ వృషభలు 3257.2 అడుగులు లాగి రెండవ బహుమతి పదివేల రూపాయలు దాత వై హనుమంతు అందజేశారు. దర్గా హెూన్నూర్ గ్రామానికి చెందిన చందు వృషబాలు 2750 అడుగులు లాగి మూడవ బహుమతి రూ. 8,000 రూపాయలు దాతలు ఆనంద్ నాగరాజ్, మహమ్మద్ రఫీ అందజేశారు. గోవిందవాడ గ్రామానికి చెందిన మారెమ్మ అవ్వ వృషబాలు 2726 అడుగులు లాగి నాలుగో బహుమతి 5,000 రూపాయలు దాత కుమ్మరి వన్నూరప్ప చేతుల మీదుగా బహుమతి అందజేశారు. రాతి దూలం పోటీల్లో తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాది మంది పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రామస్వామి, వివెల్ రామాంజనేయులు, ముక్కన్న, కెవి రాజశేఖర్, వన్నప్ప, చిన్నప్ప, మూర్తి, యుగంధర్, గోవిందా, నాగప్ప, వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎడ్ల బండ్ల పోటీలు

విడపనకల్లు: మండల కేంద్రంలోని ఉగాది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గ్రామ సర్పంచ్ బి, చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో రైతులకు యువతకు పండుగ వాతావరణం సందర్భంగా సర్పంచ్ ఆధ్వర్యంలో ఎద్దుల బండి పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన మొదటి విజేతగా సందీప్ అలియాస్ రాజు పది తులాల వెండి, రెండవ బహుమతి విజేతగా దౌడప్ప గారి ఎర్రి స్వామి ఐదు తులాల వెండి, మూడవ బహుమతిగా నింబగళ్లు ఎర్రి స్వామికి నీటి బకెట్ ఉరవకొండ గ్రామీణ సీఐ బి శేఖర్, సర్పంచ్ బి. చంద్రశేఖర్ బహుమతులను అందజేశారు. ఈ పోటీలకు 15 జతల వృషభాలు పాల్గొన్నాయి. మేనేజ్మెంట్ నిర్వాహకులు రుద్రరాజు, దస్తగిరి, రాజు తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 24, మార్చి 2023

దివ్యాంగులకు సహాయ సహకారాలు అందించాలి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని భవిత కేంద్రంలో ఉచిత దివ్యాంగుల సహాయ పరికరాల పంపిణీ జరిగిన ఎంపిక శిబిరంలో ముఖ్యఅతిథిగా శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి యు. మీనాక్షి పాల్గొని దివ్యాంగ పిల్లలకు చేయూత, సహకారం అందించి వారికి సేవ చేయాలని గురువారం సూచించారు. హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ విశిష్ట అతిథిగా పాల్గొని దివ్యాంగ పిల్లలకు తగిన ప్రోత్సాహము లభిస్తే వారు కూడా అన్ని రంగాలలో రాణించగలరని తెలియజేశారు. ఆరవ వార్డు కౌన్సిలర్ డీ. ఈ. రమేష్ కుమార్ మాట్లాడుతూ, తనకు యాక్సిడెంట్ జరిగిన తర్వాత పూర్తిగా కంటి చూపును కోల్పోయి మూడుసార్లు కంటి ఆపరేషన్లు చేయించుకొని తిరిగి చూపును పొందడం జరిగిందన్నారు. మండల విద్యాశాఖ అధికారి ఏ. హెచ్. గంగప్ప అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా సహిత విద్యా సమన్వయకర్త ఆనంద్ బాబు, ఎంఈఓ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని సామ్రాజ్యం, దుర్గాబాయి, దేశ్ముఖ్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని రమాదేవి, ఆర్థో సర్జన్ వైద్యాధికారి డేవిడ్ రాజు, ఆడియాలజిస్ట్ కుమార్, కృష్ణవేణి, ఫిజియో థెరపిస్ట్ డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ రంగరాజు, హిందూపురం ఐఆర్పి లలిత, సోమందేపల్లి ఐఆర్పి లింగరాజు, పెనుగొండ ఐఆర్పి వలీబా, రొద్దం ఐఆర్పి రంగనాథ్, ప్రశాంతి లక్ష్మి, లేపాక్షి ఐఆర్పి కమల, చిలమత్తూరు ఐ ఆర్ పి నాగేంద్ర, పరిగి ఐఆర్పి మమత, హిందూపురం ఐఈఎస్ఎస్ అంగన్వాడి కార్యకర్తలు, పుల్లన్న, గాయత్రి, సమగ్ర శిక్ష హిందూపురం మండల సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మండల వైద్యాధికారి డాక్టర్ ముస్సర్ బాషా సమక్షంలో జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణయ్య తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ఐ ఎల్ ఆర్ నందు గల చిన్నపిల్లలకు మరియు గర్భవతులకు వేయు టీకా మందులను పరిశీలించారు. అంతేకాక వ్యాధి నిరోధక టీకాలకు సంబంధించినటువంటి రికార్డులను పరిశీలించారు. అంతేగాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు, చికిత్స కొరకు వచ్చినటువంటి గర్భవతులను బాలింతలను కలిసి మాత శిశు సంరక్షణ సేవలు మరియు వ్యాధి నిరోధక టీకాలు ఏవిధంగా అందుతున్నాయి అన్న సమాచారాన్ని వారిచే జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ తీసుకోవడం జరిగింది. గ్రామ స్థాయిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ వ్యాధి నిరోధక టీకాలు ఎలా అందుతున్నాయి అన్నదానిపై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాతా శిశు సంరక్షణ మరియు వ్యాధి నిరోధక టీకాలపై అందుతున్నటువంటి సేవలు రికార్డులను పరిశీలించిన పిదప జిల్లా ఇమినైజేషన్ అధికారి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఏప్రిల్ 3 నుంచి 'పది' పరీక్షలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఏప్రిల్ 3వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్న సందర్భంగా ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందని ఇన్చార్జ్ ఎంఈఓ వెంకటరమణ నాయక్, హెచ్ఎం చెన్న కృష్ణారెడ్డి తెలిపారు. కొత్త చెరువులోనే జిల్లా పరిషత్ బాలుర బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలోని ఏడు జిల్లా పరిషత్ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఇక్కడ పరీక్షలు రాయనున్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని వారు తెలిపారు.

అక్రమ నిర్మాణాల పరిశీలన

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని అమ్మవారి పల్లి గ్రామం నందు అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదులు రాగా గురువారం తహసీల్దార్ స్వర్ణలత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పురుషోత్తం మరియు గ్రామ రెవెన్యూ అధికారులతో కలిసి సర్వే నంబర్లతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ భూమిలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని, వాటికి తగిన అనుమతులు తీసుకోవాలని ఆమె తెలిపారు.

ఊరి కొయ్యలను ముద్దాడిన విప్లవ కెరటాలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఊరి కొయ్యలను ముద్దాడిన విప్లవ కెరటాలు భగత్ సింగ్ రాజ్గురు సుఖదేవులను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిస్తూ వారి 92వ వర్ధంతిని ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో విప్లవ వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజా, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతులయ్య మాట్లాడుతూ విప్లవం అనే భావనను సాహిత్యంలో అర్థం చేసుకోకూడదని ఈ పదానికి వేరు వేరు అర్థాలు ఉన్నాయని వారు తెలిపారు. విప్లవ వీరులు రాసే కలానికి భావ ద్రోహుల గురించి తెలుసుకోవాలని వారు తెలిపారు. అంతరాలు, అసమానతలు లేని సమాజం, సంపదలో వాటా, సమగ్ర యువజన అభివృద్ధి, నూతన ప్రత్యామ్నాయ రాజకీయ విలువల కోసం పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కళాశాల కమిటీ నాయకులు గణేష్, తరుణ్, వంశీ, కిషోర్, మురళి, ధర్మ తేజ, చైతన్య, విజయ్, రవి, కృష్ణ, కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హిందూపురం టౌన్ : పట్టణంలోని భగత్ సింగ్ విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులుచంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 27న పంజాబ్ రాష్ట్రంలోని ప్రస్తుత బార్ జిల్లా లో జన్మించారు. 1931 మార్చ్ 23న లాహోర్ లో మరణించారు. భారతదేశానికి సంపూర్ణ స్వతంత్ర కావాలని బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి చిరస్థాయిగా నిలిచిన భారతరత్నాలు సర్దార్ భగత్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, ఏఐఎస్ఎఫ్ నాయకులువేణుగోపాల్, దేవరాజ్, దినేష్, వరుణ్, గోపాల్, పవన్, శరత్, వెంకటేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

విశాలాంధ్ర - బత్తలపల్లి : ద్విచక్ర వాహనంలో వెలుతూ అదుపుతప్పి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గంటాపురంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు బంధువుల కథనం మేరకు గ్రామానికి చెందిన చాకలి మల్లెపూల చంద్రయ్య (48) బత్తలపల్లికి ద్విచక్ర వాహనంలో వచ్చి తన పని ముగించుకొని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా గ్రామ సమీపంలోకి వెళ్లగానే వాహనం అదుపుతప్పి కింద పడడంతో తీవ్రంగా గాయపడి ఉండగా స్థానికులు వెంటనే బత్తలపల్లిలోని ఆర్డీటి ఆసుపత్రికి తరలించగా ఇక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. భార్య ఉమాదేవి, ఇద్దరు కుమారులు ఉన్నారు. బత్తలపల్లి పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

రెండు కార్లు ఢీ తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల పరిధిలో జానకమ్మ పల్లి గ్రామ సమీపంలో గురువారం అతివేగంతో వస్తున్న రెండు కార్లు ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై నరసింహుడు తెలిపిన వివరాలు బుక్కపట్నం నుండి పుట్టపర్తి వెళ్తున్న కారు పుట్టపర్తి నుంచి బుక్కపట్నం వస్తున్న షిఫ్ట్ డిజైర్ అనువా హానుమ ఓవర్టేక్ చేయబోయి అతివేగంతో ఢీకొనడంతో పుట్టపర్తి మునిసిపల్ మేనేజర్ హరిప్, డ్రైవర్ నరసింహమూర్తికి, రమేష్ బాబులకు తీవ్ర గాయాలు అయ్యాయని, అతివేగంతో ఢీకొన డంతో కారులోని ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో పెను ప్రమాదం తప్పిందని తెలిపారు. గాయపడిన వారిని పుట్టపర్తి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

వరకట్నపు వేధింపు కేసులో జైలు శిక్ష

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని రేణుక అనే వివాహితపై భర్త, అత్తలు అదనపు కట్నం కోసం వేధించగా, మృతి చెందిన కేసులో వారి ఇరువురికి 10 సంవత్సరాల మూడు నెలలు జైలు శిక్ష విధించడం జరిగిందని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ సుబ్రహ్మణ్యం గురువారం పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ 2014లో పట్టణంలోని వైఎస్సార్ కాలనీకి చెందిన మందాల రేణుక అను ఆమెను భర్త మందాల రామాంజనేయులు, అత్త మందాల వసుంధరమ్మలు అధిక కట్నం కోసం ప్రతి రోజు వేధించేవారు అని తెలిపారు. దీంతో మనో వేదనకు గురి అయిన మందాల రేణుక ఉరివేసుకొని మృతి చెందిందని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 41/2014 లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అనంతరం వారి ఇరువురిని రిమాండ్కు పంపడం జరిగిందని తెలిపారు.

ప్రశాంతంగా పండుగ నిర్వహించుకోవాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ డి.ఎస్.పి హుస్సేన్ పీరా అధ్యక్షతన పోలీస్ స్టేషన్లో గురువారం నియోజకవర్గంలో అన్ని మసీదుల ముస్లిం మత పెద్దలను పిలిపించి రంజాన్ పండుగ ప్రశాంతముగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని పలు సూచనలు చేశారు. అటువంటి సంఘటనలు జరిగినయెడల పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని, కావున ప్రతి ఒక్కరు స్నేహభావంతో ఈ పండుగ ను జరా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. పెనుకొండ ఎస్సై రమేష్ బాబు మరియు జమేదార్లు శ్రీవాసులు, దదవీర్ పాల్గొన్నారు.

సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష పై, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఈనెల 24వ తేదీన ధర్మవరం నుండి తిరుమల వరకు పాదయాత్రను నిర్వహిస్తున్నామని ఈ విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని వారు తెలిపారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ధర్మారం నుండి తిరుమలకు కాలినడకతో వెళుతున్నట్లు వారు తెలిపారు. తొలుత పట్టణంలోని కొత్తపేటలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి శుక్రవారం ఉదయం 9 గంటలకు ప్రారంభం పుతుందన్నారు.

ఘనంగా జ్యోతుల ఉత్సవం

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలో సమీపంలో ఉన్న గుమ్మయ్య గారి పల్లిలో వెలసిన మారెమ్మ దేవి ఆలయంలో గురువారం జ్యోతుల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. మారెమ్మ దేవాలయంలో ప్రతి సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని ఉగాది పండుగ రోజున మారెమ్మ దేవి పల్లకీని గుమ్మయ గారి పల్లి గ్రామం అంతా ఊరేగింపు తీసుకెళ్లారు. అనంతరం ఉగాది పండుగ మరుసటి రోజు గ్రామంలో ఉండే మహిళలందరూ పెద్ద ఎత్తున జ్యోతులతో కలశాలతో ఊరేగింపుగా వచ్చి మారమ్మ దేవి ఆలయం చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మారెమ్మ దేవి ఆలయ ట్రస్ట్ చైర్మన్ దేవి రాజు స్వామి ఆధ్వర్యంలో కొమ్మూరు ప్రతాపరెడ్డి కుటుంబ సభ్యులు జ్యోతులతో వచ్చిన దాదాపు 200 మహిళా భక్తులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మారెమ్మ దేవి ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు గుమ్మయగారిపల్లి భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

విశాలాంధ్ర-అమడుగూరు: మండల పరిధిలోని తుమ్మల గ్రామం పుట్టపర్తిమ్మ పల్లి కి చెందిన దేవిరెడ్డి సూర్యప్రతాప్ రెడ్డి గత కొంత కాలం క్రితం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకొని మృతి చెందారు. మృతుని కుమారుని ఉన్నత విద్య అభ్యాసం కోసం ఎంత ఖర్చైనా తానే చూసుకుంటానని, ముందుకు వచ్చి మొదట 50 వేల రూపాయల నగదును విద్యార్థి తల్లి కి డి విశ్వనాథ్ రెడ్డి అందజేశారు. తుమ్మల సర్పంచ్ రంగారెడ్డి, గ్రామస్తులు పాల్గొని దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు.

చలివేంద్రాలు ఏర్పాటు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: చలివేంద్రాలు ఎంతోమందికి దాహార్తిని తీరుస్తాయని రక్త బంధం ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ పేర్కొన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని, వేసవికాలం ప్రారంభం కావడం ఎండలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పాదచారులు పట్టణ ప్రజలు వివిధ పనుల మీద వచ్చే ప్రజలకు ఈ చలివేంద్రాన్ని పట్టణంలోని కేశవ నగర్ లో ఏర్పాటు చేయడం జరిగిందని కన్నా వెంకటేష్ తో పాటు సభ్యులు ఉదయ్ కుమార్, ఉమేష్,సహృదయం హెల్పింగ్ హ్యాండ్స్ వెంకటరమణ తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ముగ్గురు అరెస్టు

విశాలాంధ్ర-గోరంట్ల: కర్ణాటక ప్రాంతం నుండి అక్రమంగా మద్యం తరలిస్తుండగా రెండు కేసులు నమోదు చేసి ముగ్గురిని అరెస్ట్ చేసి మద్యం స్వాధీనం చేసుకొని రెండు ద్విచక్ర వాహనాలు సీజ్ చేసినట్టు సిఐ సుబ్బరాయుడు తెలిపారు. రాబడిన సమాచారము మేరకు 23 వతేదీ ఉదయం 9.45 గంటల సమయములో గోరంట్ల మండలం లోని పూలేరు గ్రామ శివార్లలో, గోరంట్ల మండలం, గుమ్మయగారిపల్లి క్రాస్ కి చెందిన దొమ్మర నరసింహప్ప, (41)తండ్రి నరసింహప్ప, మరియు అతని భార్య నాగరత్నమ్మ ఇద్దరు మోటర్ సైకిల్లో కర్ణాటక రాష్ట్రంలోని పెనుబర్తి గ్రామములో గల మద్యం షాపు యజమాని రామనాథం వద్ద కర్ణాటక రాష్ట్ర తయారీ మద్యమును, అక్రమంగా, గోరంట్లకు 192 హేవార్డ్స్ చీర్స్ విస్కీ (90 ఎం ఎల్) మద్యం టెట్రా ప్యాకెట్లలను తరలిస్తుండగా, వారిని అరెస్టు చేసి, కేసు నమోదు చేసి, పెనుకొండ కోర్టు వారి వద్ద హాజరు పరిచామన్నారు. అలాగే రాంపురం గ్రామానికి చెందిన కే అంజనేయులు 288 హై వాల్స్ చీర్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లను కర్ణాటక నుండి కొండాపురం క్రాస్ వద్ద తరలిస్తుండగా అరెస్టు చేసి ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి కోర్టుకు హాజరు పరిచామని తెలిపారు.

యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలో తెదేపా కార్యాలయం కార్యాలయం నందు గురువారం రొద్దం, సోమందేపల్లి,పరిగి, గోరంట్ల మండలంలోని నియోజ కవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ. టీడీపీ నాయకులు ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ మధ్యాహ్నం యువగళం పాదయాత్ర మన నియోజకవర్గంలోని గోరంట్ల మండలం లోని గౌనివారిపల్లి గ్రామం వద్ద ప్రవేశిస్తున్న సందర్భంగా మీరందరు గ్రామాల్లో టీడీపీ నాయకులను, కార్యకర్తలను ,మహిళలను ప్రజలను పెద్దఎత్తున తరలించి పాల్గొని విజయవంతం చేయాలని పాదయాత్ర లో మీరందరు నడచి నారా లోకేష్ బాబుకి మద్దతుగా ఉండాలని తెలియ చేశారు. అనంతరం యువగళం పాదయాత్ర పోస్టర్లు విడుదల చేశారు.

గోరంట్ల: ఈ నెల 26 వతేదీ తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి యువగళం రథసారథి నారా లోకేష్ 400 రోజులు 4000 కిలోమీటర్ల పాదయాత్ర సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలంలో ప్రవేశిస్తుండగా ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప మరియు ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పరిశీలించారు. అలాగే మండలంలో రెండు రోజులు పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని టిడిపి శ్రేణులు ఎవరు ఇబ్బందులు పడకుండా భోజన వసతి సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే నిమ్మల క్రిష్టప్ప మహిళలకు చీరలను, యువకులకు 12 వేల టీషర్టులను పంపిణీ చేయడానికి తెప్పించడంతో వాటిని సవితమ్మ ,సీనియర్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నిమ్మల చంద్రశేఖర్, మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, పట్టణ కన్వీనర్ రఘునాథరెడ్డి, శ్రీనివాసులు, ఎల్ ఎన్ నారాయణస్వామి, పెట్రోల్ బంక్ హంపయ్య, నిమ్మల శ్రీధర్,హేమ సుందర్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

గోరంట్ల: మార్చి 26వ తేదీ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువగళం రథసారథి నారా లోకేష్ 400 రోజులు 4000 కిలోమీటర్ల పాదయాత్ర సందర్భంగా సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలంలోకి ప్రవేశిస్తుండగా పాలసముద్రం, కొనికెదిపల్లి గ్రామాల వద్ద ఏర్పాట్లను శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బి కె పార్థసారథి పరిశీలించారు. మండల కన్వీనర్ సోమశేఖర్, జిల్లా కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, మనోహర్, ఉమర్, బొప్పిలి రాము, వేణు, జయరాం, నరేంద్ర, బెల్లాలచెరువు చంద్ర, వానవోలు రఘునాథ్, మూర్తి, సోమశేఖర్, శ్రీనివాసులు, జయచంద్రారెడ్డి, గంగాధర్, సన్నీ, శ్రీరాములు, సుబ్బారాయుడు, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం అందజేత

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ గురువారం నియోజకవర్గంలోని పలు మండలాలలో పర్యటిస్తూ బాధితులకు తగిన నగదును అందజేస్తూ ఆదుకున్నారు. బత్తలపల్లి మండలం పోట్లమర్రి గ్రామానికి చెందిన బత్తల మల్లేష్, గొట్లూరు చెందిన దాసరి ఈశ్వరయ్య, ధర్మవరం లోని శాంతినగర్ లో గల హాజీ పీర, పట్టణంలోని దిమ్మెల సెంటర్ కు చెందిన గాలి నారాయణస్వామి, పట్టణంలోని 27వ వార్డుకు చెందిన ఆటో డ్రైవర్ నరసింహులు, రాజేంద్రనగర్ ఫయాజ్ కుమార్తెకు వైద్య ఖర్చుల నిమిత్తం మరో రూ.25 వేలు, పోట్ల మర్రిలో మృతిచెందిన ఆదిమూర్తి, కాటమయ్యల కుటుంబాలకు రూ. 10 వేలు, పట్టణములోని శాంతినగరకు చెందిన తలారి లింగమ్మ కుటుంబానికిరూ. 25 వేలు అందించారు. మృతుల చిత్రపటాలకు పూలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామంలో గోనుగుంట్ల మాధవయ్య ఆకస్మిక మృతి చెందడంతో అక్కడికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలువేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదేవిధంగా బత్తలపల్లి మండలం వెంకట గారి పల్లి కి చెందిన గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకొంటుండగా, అక్కడికి వెళ్లి పరామర్శించి ధైర్యాన్ని నింపారు. ముదిగుబ్బ మండలం నల్లబోయనపల్లి గ్రామానికి చెందిన గాలి నారాయణస్వామి కుటుంబ సభ్యులకు కూడా 25వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆటో ప్రమాదంలో మరణించిన ఉరుకుకి ఒకరు గాయాలైన వారికి కలిపి ఒక లక్ష 75 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడంతో బాధితులు గోనుగుంట్ల సూర్యనారాయణకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డిష్ రాజు, మాజీ వైస్ చైర్మన్ శీన, దుశా కృష్ణ, నబీ రసూల్, సయ్యద్ బాబా, మల్లేనిపల్లి రాజు, బత్తలపల్లి , తాడిమర్రి, ముదిగుబ్బ పార్టీ కన్వీనర్లు వీర నారప్ప, నారాయణస్వామి, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు

భక్తి శ్రద్ధలతో రంజాన్ జరుపుకోవాలి

విశాలాంధ్ర-గోరంట్ల: 23 వ తేదీ నుండి ప్రారంభం కానున్న రంజాన్ నెల సందర్భంగా గోరంట్ల పట్టణంలోని ముస్లిం పెద్దలను, జామియా మసీదు కమిటీ సభ్యులను,అన్ని మసీదుల యొక్క ముత్తవల్లిలను మరియు ముస్లిం వాలంటీర్ ఆర్గనైజేషన్ సభ్యులతో గోరంట్ల పోలీస్ స్టేషన్ నందు సిఐ సుబ్బరాయుడు పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. అలాగే సూచనలు సలహాలను ఇచ్చారు, అందులో భాగంగా పవిత్రమైన రంజాన్ నెలలో ఉపవాస ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. రాత్రి సమయాలలో ప్రార్థన ముగిసిన వెంటనే రోడ్ల పైన ఉండకుండా ఇంటికి వెళ్లాలన్నారు. రాత్రి సమయాలలో రోడ్ల పైన తిరిగి లైట్లు పగలగొట్టడం గాని బైక్ రైడింగ్ చేయడం గాని చేయకూడదన్నారు. మసీదులలో రాత్రి ప్రార్థన సమయాలలో ఇతరులకు ఇబ్బంది కలగకుండా సౌండ్ పెట్టుకోవాలన్నారు. ప్రార్థనలు మసీదులోనే చూసుకోవాలని రోడ్ల పైన ఎలాంటి షామియానా వేయకూడదన్నారు. సహర్, ఇఫ్తార్ విందు కార్యక్రమాలు క్రమశిక్షణతో జరుపుకోవాలని,ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ వారు జారీ చేసిన జీవో ప్రకారం ముస్లిం ఉద్యోగస్తులు ఒక గంట ముందుగానే డ్యూటీముగించుకొని ప్రేయర్ కు వెళ్లవచ్చు అని అన్నారు. ముత్తవల్లీలు, మాజీ ముత్తవల్లీలు హాజరు అయ్యారు.

విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

28, 29, 30 శ్రీరామనవమి వేడుకలు

30న ఎద్దుల బండ్ల పోటీలు

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని కరావులపల్లి తండా వద్ద ప్రతి ఏడాది ఆనవాయితీగా నిర్వహిస్తున్న శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా దాదాపు 60 లక్షలకు పైగా సొంత నిధులతో పారిశ్రామికవేత్త, కరావులపల్లి తండావాసి, ఆలయ ధర్మకర్త సునీత రాజ్, శంకర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈశ్వరుని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో జడ్పీటిసి పాలే జయరామ్ నాయక్, గంపల రమణారెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 28 నుండి 30వ తేదీ వరకు మూడు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు, ఎద్దుల బండ్ల పోటీలు, జిల్లాలోని ఎస్టీ ప్రజాప్రతినిధులకు సన్మాన కార్యక్రమాలు, నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభిప్రాయం మేరకు ఎద్దుల బండ్ల పోటీలలో గెలుపొందిన మొదటి విజేతకు 60 వేల నగదు బహుమతి, రెండవ బహుమతి 50 వేలు, మూడవ బహుమతి 40, నాలుగవ బహుమతి 30 వేలు,5 వ బహుమతి 20 వేలు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. ఎద్దుల బండ్ల పోటీలలో పాల్గొనే దలచిన బండ్ల యజమానులు అడ్వకేట్ తిప్పనాయక్ ఫోన్ నెంబర్:- 9440848975 నంబర్ కు 28 వ తేదీ లోపు రూ 500 చెల్లించి, పేరు నమోదు చేసుకుని, రశీదు పొందాలన్నారు. ఈ సమావేశంలో అడ్వకేట్ తిప్ప నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ నాయక్, ఎంపీటీసీ నాగే నాయక్,జగదీష్ నాయక్,స్వామి నాయక్, పాల్గొన్నారు.

దేవాలయాలలో ఉగాది సంబరాలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: తెలుగు సంవత్సరాది వేడుకలు పట్టణంలోని అన్ని దేవాలయాలలో ఉగాది సంబరాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్ని దేవాలయాలలో ప్రత్యేక పూజలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగానే బాబు బాలాజీ శిష్య బృందం ఆలపించిన చిన్నారుల నృత్యం అందరినీ ఆకట్టుకుంది. కొత్తపేటలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన వైనం అందరినీ ఆకట్టు ఉంది. అదేవిధంగా బ్రాహ్మణ వీధిలోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆస్థాన సేవ నిర్వహించడం జరిగింది. ఆలయ పూజారులు భాను ప్రతాప్, కోనేరాచార్యులు, బాబు స్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ దాసెట్టి సుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు పోరాల పద్మావతి, పోరాల పుల్లయ్య ,సత్రశాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మూలమూర్తికి సుప్రభాత సేవతో ఉత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రాకారోత్సవం నిర్వహించి అన్నమయ్య సేవా మండలి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం గావించారు. తదుపరి శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి లో జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ఆధ్వర్యంలో ఉగాది పండుగ సంబరాలు లో భాగంగా ధర్మవరం నాట్యాచార్యులు బాబు బాలాజీ, కమల బాలాజీ ల కుమార్తె రామ లాలిత్య చేసిన నాట్యం అందరినీ ఆకట్టుకుంది.

అనురాధ గెలుపు పట్ల హర్షం

విశాలాంధ్ర - అగళి: రాష్ట్రంలో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన పంచుమర్తి అనురాధ 23 ఓట్లతో గెలు పొందడంతో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పూర్తి మెజార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఉన్నప్పటికీ కేవలం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు 19 మంది ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి చివరి నిమిషంలో తెలుగుదేశం పార్టీ తరపున పంచుమర్తి అనురాధను పోటీలో నిలబెట్టారు. తెలుగుదేశం పార్టీ తరపున 19 మంది ఎమ్మెల్యేలతో పాటు వైఎస్సార్ పార్టీ తిరుగుబాటు ఎమ్మెల్యేలు ఇద్దరు, మరో ఇద్దరు ఓట్లు వేసి గెలిపించారని వారు హర్షం వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పైన రాష్ట్రంలో పూర్తిగా వ్యతిరేకత ప్రారంభమైందని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొందడం తథ్యమన్నారు.